RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
quicktodaynews.com


RNI NO: TELTEL/2023/86487
quicktodaynwes.com
క్విక్ టుడే
QUICK TODAY తెలుగు దినపత్రిక

క్విక్ టుడే

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 29 డిసెంబర్ 2025 quicktodaynews.com


# కేసీఆర్ దమ్ముంటే అసెంబ్లీలో మాట్లాడాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ క్లాక్ టవర్ డిసెంబర్ 28 (క్విక్ టుడే న్యూస్):** అవినీతిని ప్రశ్నించిన సొంత కూతురినే బయటకు వెళ్లగొట్టారని, కల్వకుంట్ల కవిత అడిగిన దోచుకున్న వేల కోట్ల రూపాయల లెక్కలు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశంలో అనేక ప్రాజెక్టులు నిర్మించారని చెప్పారు. దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్‌తో పాటు అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బ్యాంకులను జాతీయీకరించి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి సాంకేతికతను పరిచయం చేశారని పేర్కొన్నారు. సోనియా గాంధీది త్యాగాల కుటుంబమని తెలిపారు. రాజీవ్ గాంధీ మరణానంతరం రెండు సార్లు ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికీ సోనియా గాంధీ స్వీకరించలేదని అన్నారు. ఆర్థికవేత్తలైన పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లకు అవకాశం కల్పించారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సోనియా గాంధీ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా పేదలకు వంద రోజుల ఉపాధి కల్పించారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరును తొలగించిందని ఆరోపించారు. జనవరి 5 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో దీనిపై ఉద్యమం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు పార్టీలకతీతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 45 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీతో నల్లగొండ పట్టణం పార్టీ శ్రేణులతో కిక్కిరిసింది. నల్లగొండ నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అనుప రెడ్డి, సుంకరబోయిన బిక్షం యాదవ్, కుసుకుంట రాజిరెడ్డి, నాయకులు షేక్ జహంగీర్, బద్దం సుధీర్, మామిడి కార్తీక్, కట్టబోయిన పవన్ తదితరులు పాల్గొన్నారు.





